



# తొలి సమయం

దిన పత్రిక

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 70 | మంగళవారం 11-03-2025 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..


## చేతికొచ్చిన పంటల రక్షణే ప్రభుత్వ కర్తవ్యం

**చివరి భూములకూ నీరందేలా చూడాలి**

**విద్యుత్ సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేవు**

**మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు**



**హైదరాబాద్, మార్చి 10:**
చేతికొచ్చిన పంటలను కాపాడుకోవడ మే ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డి అధికారులకు స్పష్టం చేశారు. ఆ దిశగానే పనిచేయాలని వారికి సూచించారు. ప్రాజెక్టుల నుంచి సాగునీటి విడుదల విషయంలో అసత్య ప్రచారాలు చేస్తున్నారని, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, వాస్తవాలు ప్రజలకు వివరించాలన్నారు. సచివాలయం నుంచి మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఆయన సోమవారం జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, వ్యవసాయ శాఖ అ?ధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రబీ సీజన్ పంట మరో 15 రోజుల్లో చేతికి రానుందని, అధికారులంతా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ రైతులకు తోడ్పాటు అందించాలన్నారు. తొలుత ఆయకట్టు చివరి భూములకు నీరు అందేలా చూడాలన్నారు. పంటలు కీలక దశలో ఉన్నాయని, వాటిని కాపాడుకోవడానికి అవసరమైన ప్రయత్నాలు చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో నిజానిజాలు తెలుసుకోకుండా పంటల నష్టం గురించి దుష్ప్రచారం జరుగుతుందని, దీన్ని కట్టడి చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. బోర్లు ఎండిపోవడం, మోటార్లు కాలిపోవడం వంటి కారణాలతో పంటనష్టం జరుగుతుందంటూ.. రాజకీయంగా వాడుకోవడానికి కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయని, వాస్తవాలు రైతులకు వివరిస్తూ ముందుకెళ్లాలన్నారు. ప్రణాళిక ప్రకారం రబీలో నీటిని అందించడానికి ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ, నిరంతరం పరిస్థితిని గమనిస్తున్నామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి చెప్పారు. రబీ సాగులో రైతులకు ఇబ్బందులు లేకుండా నీటిని అందించడంతో పాటు 24 గంటల పాటు విద్యుత్‌ను సరఫరా చేస్తున్నామని మంత్రి ఉత్తమ్ గుర్తుచేశారు.

# హిందీపై మాటల యుద్ధం

**కేంద్ర విద్యా శాఖ మంత్రి ప్రధాన్**

**విద్యార్థులను నాశనం చేస్తున్న తమిళనాడు ప్రభుత్వం**

**మంత్రిది అహంకారపూరిత ధోరణి**

**తమిళనాడు సీఎం స్టాలిన్ విమర్శ**



**న్యూఢిల్లీ, మార్చి 10:** జాతీయ విద్యా విధానంపై సోమవారం లోక్‌సభతో పాటు, బయట కూడా మాటల యుద్ధం కొనసాగింది. త్రిభాషా సూత్రం పేరుతో కేంద్రం బలవంతంగా హిందీని రుద్దతోందని తమిళనాడుకు చెందిన డీఎంకే ఆరోపించగా, తమిళనాడు ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తోందని కేంద్రం ప్రత్యారోపణ చేసింది. ఈ సందర్భంగా కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చేసిన వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. ఆయన నోరును అదుపులో పెట్టుకోవాల్సి ఉంటుందని తమిళనాడు సీఎం ఎం.కె.స్టాలిన్ వ్యాఖ్యానించారు.

**కావాలనే రాజకీయం చేస్తున్నారు: ప్రధాన్**

తొలుత లోక్‌సభలో డీఎంకే ఎంపీలు జాతీయ విద్యా విధానం అంశాన్ని లేవనెత్తి కేంద్రం తీరుపై నిరసన వ్యక్తం చేశారు. దీంతో స్పీకర్ ఓం బిర్లా సభను అరగంట పాటు వాయిదా వేశారు. ఆ తర్వాత మళ్లీ సభను ప్రారంభించినప్పటికీ పరిస్థితిలో ఎటువంటి మార్పు లేదు. డీఎంకే ఎంపీలు మరోసారి నిరసన తెలుపుతుండగా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పీఎం శ్రీ (పీఎం స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా) పథకంపై అడిగిన ప్రశ్నకు బదులిస్తూ.. తమిళనాడు విద్యార్థుల భవిష్యత్తును డీఎంకే నాశనం చేస్తోందని మండిపడ్డారు. హిందీ భాష అమలు అంశంలో తమిళనాడు సీఎం స్టాలిన్ ప్రజలను తప్పుతోవపట్టిస్తున్నారని ఆరోపించారు. తమిళనాడు ప్రభుత్వం ఈ అంశాన్ని ఉద్దేశ పూర్వకంగానే రాజకీయం చేస్తోందని, విద్యార్థుల భవిష్యత్తును గందరగోళంలోకి నెట్టాలని చూస్తోందని ఆరోపించారు. డీఎంకే అనాగరికంగా, అప్రజాస్వామికంగా వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. తమిళనాడు ప్రభుత్వం మొదట్లో నూతన విద్యా విధానం అమలుపై సంతకం చేయడానికి అంగీకరించిందని, కానీ ఇప్పుడు అనవసరంగా రాద్ధాంతం చేస్తోందని విమర్శించారు. డీఎంకేలో ఉన్న అంతర్గత విభేదాల కారణంగానే త్రిభాషా సూత్రాన్ని వ్యతిరేకిస్తున్నారని విమర్శించారు. ఈ సందర్భంగా మంత్రి ఉపయోగించిన మాటలపై డీఎంకే సభ్యులు అభ్యంతరం చెప్పగా స్పీకర్ వాటిని రికార్డుల నుంచి తొలగించారు. డీఎంకే సభ్యురాలు కనిమొళి.. మంత్రి ప్రధాన్‌పై సభా హక్కుల తీర్మానం ప్రవేశపెడుతామంటూ స్పీకర్‌కు నోటీసు అందజేశారు.

**మేం ఎప్పుడూ ఒప్పుకోలేదు**

డీఎంకే సభ్యులు కనిమొళి, దయానిధి మారన్‌లు మాట్లాడుతూ నూతన విద్యా విధానం, త్రిభాషా సూత్రాన్ని డీఎంకే ఎప్పుడూ అంగీకరించలేదని తెలిపారు. ఉత్తరాది విద్యార్థులు కేవలం ఒక్క భాషను నేర్చుకుంటుండగా, తమిళనాడులో మూడు భాషలు ఎందుకు నేర్చుకోవాలని ప్రశ్నించారు. తాము హిందీకి వ్యతిరేకం కాదని చెప్పారు. ఆసక్తి ఉంటే విద్యార్థులు స్వచ్ఛందంగా నేర్చుకోవచ్చని, బలవంతంగా రుద్ద కూడదని స్పష్టం చేశారు. మంత్రి ప్రధాన్ వైఖరికి నిరసనగా డీఎంకే ఎంపీలు పార్లమెంటు బయట నిరసన తెలిపారు. తమిళనాడులో కూడా పలు చోట్ల నిరసనలు తెలిపారు.


**కేంద్ర మంత్రి.. రాజునని భావిస్తున్నారు: స్టాలిన్**

లోక్‌సభలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వ్యాఖ్యలపై స్టాలిన్ మండిపడ్డారు. ఎక్స్‌లో పోస్టు పెడుతూ "కేంద్ర విద్యా మంత్రి రాజునని అనుకుంటున్నారు. అహంకారంతో మాట్లాడుతున్నారు. క్రమశిక్షణలో ఉంచాల్సిన అవసరం ఉంది" అని వ్యాఖ్యానించారు. ఆయన తమిళనాడు ప్రజలను అవమానపరుస్తున్నారని విమర్శించారు. ప్రధాని మోదీ ఇందుకు అంగీకరిస్తున్నారా? అని ప్రశ్నించారు. త్రిభాషా సూత్రాన్ని అంగీకరించకపోతే తమిళనాడు విద్యా రంగానికి ఇవ్వాల్సిన నిధులను నిలిపివేస్తామంటూ బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని ఆరోపించారు. "తమిళనాడు విద్యార్థుల కోసం ఉద్దేశించిన, మా నుంచి వసూలు చేసిన పన్నుల్లో భాగమైన నిధులను విడుదల చేస్తారా? లేదా? ఈ ఒక్కదానికి సమాధానం ఇవ్వండి" అని ప్రశ్నించారు. కేంద్రం ప్రతిపాదించిన త్రిభాషా విధానం ఆరెస్సెస్ అజెండాయే తప్ప విద్యావిధానం కాదని తమిళనాడు విద్యా శాఖ మంత్రి అన్బిల్ అన్నారు.

# ఐదు ఎమ్మెల్సీ సీట్లకు ఐదుగురు

**- ఏకగ్రీవ ఎన్నిక లాంఛనమే కాంగ్రెస్, సీపీఐ అభ్యర్థుల నామినేషన్ల**

**- దాఖలుకు హాజరైన సీఎం, మంత్రులు - కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ అభ్యర్థి దాసోజు శ్రవణ్ నామినేషన్**



**హైదరాబాద్, మార్చి 10:** ఎమ్మెల్యే కోటా పరిధిలోని ఐదు ఎమ్మెల్సీ సీట్లకు కాంగ్రెస్ తరఫున ముగ్గురు, సీపీఐ, బీఆర్ఎస్ తరపున ఒక్కొక్కరు నామినేషన్లు దాఖలు చేశారు. ఎమ్మెల్యేల సంఖ్యాబలాన్ని బట్టి ఐదు సీట్లకుగాను నాలుగింటిలో పోటీ చేయాలని నిర్ణయించిన కాంగ్రెస్.. అందులో ఒకటి మిత్రపక్షం సీపీఐకి కేటాయించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో కాంగ్రెస్ తరఫున అద్దంకి దయాకర్, శంకర్‌నాయక్, విజయశాంతి, సీపీఐ తరఫున నెల్లికంటి సత్యం అసెంబ్లీలో ఎన్నికల అధికారి ఉపేందర్‌రెడ్డికి సోమవారం తమ నామినేషన్ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్, మంత్రులు, పార్టీ ఎమ్మెల్యేలు, సీపీఐ నేత కె.నారాయణ, ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. మజ్లిస్ ఎమ్మెల్యేలు జాఫర్ హుసేన్, ఖాజా మొయినుద్దీన్ సైతం పాల్గొనడం ద్వారా.. అధికార కాంగ్రెసకే తమ మద్దతు ఉంటుందని స్పష్టత ఇచ్చినట్లయింది.

# నేడు ఢిల్లీకి మంత్రి కోమటి రెడ్డి

**ఆర్ఆర్ఆర్ విషయమై కేంద్ర మంత్రి గడ్కరీతో భేటీ**

**హైదరాబాద్, మార్చి 10:**
తెలంగాణకు మంజూరు చేసిన రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) పనుల్లో వేగం పెంచాలని కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరనుంది. ఈ మేరకు మంగళవారం ఢిల్లీలో కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీతో రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి భేటీ కానున్నారు. ఈ సందర్భంగా ఆర్ఆర్ఆర్‌కు సంబంధించిన పలు అంశాలపై చర్చించనున్నారు. ఉత్తరభాగం నిర్మాణం కోసం టెండర్లను ఆహ్వానించినప్పటికీ కేంద్ర క్యాబినెట్‌లో ప్రాజెక్టు ఆమోదం పొందలేదని, త్వరితగతిన ఆమోదం తెలిపి, రహదారి నిర్మాణ పనులను ప్రారంభించాలని కోరనున్నారు. అదే విధంగా హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి ఆరు వరుసల విస్తరణకు సంబంధించిన పనులను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేయనున్నారు. ఇప్పటికే విస్తరణపై అధ్యయనం చేసేందుకు కేంద్రం డీపీఆర్ కన్సల్టెన్సీని నియమించిన నేపథ్యంలో ఆ రిపోర్టును త్వరితగతిన ఇచ్చేలా సంస్థకు సూచించే అంశంపై కేంద్రమంత్రితో చర్చించనున్నారు.

# ప్రణయ్ హంతకుడికి మరణ శిక్ష

**నరికి చంపిన సుభాషశర్మకు ఉరి ఖరారు**

**అమృత బాబాయి శ్రవణ్‌కుమార్ సహా ఆరుగురికి యావజ్జీవ కారాగారం**

**సంచలన తీర్పు వెలువరించిన నల్లగొండ అదనపు జిల్లా కోర్టు**



**నల్లగొండ, మార్చి 10:**
దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ప్రణయ్ హత్యకేసులో.. నల్లగొండ రెండో అదనపు జిల్లా కోర్టు, ఎస్సీఎస్టీ ప్రత్యేక న్యాయస్థానం సోమవారం సంచలన తీర్పునిచ్చింది. ఈ కేసులో ప్రధాన నిందితుడు మారుతీరావు(ఏ1) 2020లో ఆత్మహత్య చేసుకోగా.. ఏ2 సుభాషశర్మకు మరణ శిక్ష, మిగతా ఆరుగురికి యావజ్జీవ కారాగార శిక్షను విధిస్తూ.. జడ్జి రోజారమణి తీర్పునిచ్చారు. కేసు పూర్వాపరాల్లోకి వెళ్తే.. మిర్యాలగూడకు చెందిన తిరునగరు మారుతీరావు కుమార్తె అమృతవర్షిణి, పెరుమాళ్ల ప్రణయ్ తొమ్మిదో తరగతి నుంచి కలిసి చదువుకున్నారు. ఆ స్నేహం ప్రేమగా మారింది. కులాలు వేరుకావడంతో పెద్దలు తమ ప్రేమను అంగీకరించరని గ్రహించి.. వారిద్దరూ 2018 జనవరి 31న హైదరాబాద్ ఆర్యసమాజ్‌లో పెళ్లి చేసుకున్నారు. తన కూతురు అమృత ఒక ఎస్సీ(మాల)ను వివాహం చేసుకోవడాన్ని జీర్ణించుకోలేని మారుతీరావు(ఆర్యవైశ్య సామాజికవర్గం) ఆ పెళ్లిని పెటాకులు చేసేందుకు ప్రయత్నించారు. ఓ దశలో తన కుమార్తెను వదిలేస్తే.. రూ.1.50 కోట్లు ఇస్తానంటూ ప్రణయ్ తల్లిదండ్రులను మభ్యపెట్టారు. అయితే తమకు మారుతీరావు, ఆయన సోదరుడు శ్రవణ్‌కుమార్ నుంచి ముప్పు పొంచి ఉందంటూ ప్రణయ్-అమృత పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు పలుమార్లు మారుతీరావుకు కౌన్సెలింగ్ ఇచ్చి, ఆయనలో మార్పు తీసుకొచ్చారు. అంతా ప్రశాంతంగా ఉందని భావిస్తున్న సమయంలో.. ప్రణయ్-అమృత పెళ్లి విందు వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీన్ని జీర్ణించుకోలేని మారుతీరావు.. కులోన్మాదం, ప్రతీకారంతో రగిలిపోయారు. ప్రణయ్‌ని హత్య చేయించాలని నిర్ణయించుకుని, మిర్యాలగూడకు చెందిన మహమ్మద్ అబ్దుల్ కరీంకు రూ.కోటి సుపారీ ఇచ్చాడు. దాంతో కరీం.. హైదరాబాద్‌లోని మలక్‌పేటకు చెందిన అబ్దుల్‌బారీ, బిహార్‌లోని సమస్తిపూర్ జిల్లా జగత్‌సింగ్‌పూర్ గ్రామానికి చెందిన సుభాషశర్మ, నల్లగొండ పట్టణానికి చెందిన అస్గర్‌అలీ(గుజరాత్ మాజీ హోంమంత్రి హరేన్‌పాండ్య హత్యకేసు నిందితుడు)లతో గ్యాంగ్ ఏర్పాటు చేశాడు. గర్భిణిగా ఉన్న అమృతను ప్రణయ్ 2018 సెప్టెంబరు 14న మిర్యాలగూడలోని ఓ ప్రైవేటు ఆస్పత్రి తీసుకెళ్లిన సమయంలో.. సుభాష్ శర్మ అతణ్ని కత్తితో పొడిచి, చంపాడు. ఈ ఘటనను చూసిన అమృత, ప్రణయ్ తల్లి ప్రేమలత పెద్దపెట్టున కేకలు వేస్తూ.. మూర్ఛపోయారు. ప్రణయ్ తండ్రి బాలస్వామి ఫిర్యాదు మేరకు మిర్యాలగూడ వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు ప్రారంభించారు. అప్పట్లో ఈ హత్య దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. కుల వ్యతిరేక.. ప్రజా సంఘాల నేతలు ఈ హత్యను తీవ్రంగా ఖండించి, ర్యాలీలు, ఆందోళనలు నిర్వహించారు. ఈ కేసును సీరియస్‌గా తీసుకున్న అప్పటి నల్లగొండ జిల్లా ఎస్పీ(ప్రస్తుతం హైడ్రా కమిషనర్) ఏవీ రంగనాథ్ నాలుగు రోజుల్లో ఎనిమిది మంది నిందితులను అరెస్టు చేశారు. తొమ్మిది నెలల్లోనే 1,600 పేజీల చార్జిషీట్‌ను కోర్టుకు సమర్పించారు.

# సీఎం రేవంత్ రాజీనామా చేయాలి

**కాంగ్రెస్ పాలనకు ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలే రెఫరెండం**

**పంటలు ఎండిపోవడానికి రేవంత్ రెడ్డి వైఫల్యమే కారణం**

**కృష్ణా నీటిని చంద్రబాబు ఏపీకి తరలిస్తుంటే మౌనం**

**మాజీ మంత్రి హరీశ్ రావు ధ్వజం**



**హనుమకొండ టౌన్/జనగామ మార్చి 10:**
ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను తుక్కు తుక్కుగా ఓడించారని బీఆర్ఎస్ నేత, మాజీమంత్రి హరీశ్‌రావు అన్నారు. 15 నెలల పాలనకు రెఫరెండంగా నిలిచిన ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమికి బాధ్యతగా సీఎం రేవంత్‌రెడ్డి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ఆవిర్భావ సభకు స్థలాన్ని పరిశీలించేందుకు సోమవారం హనుమకొండ వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడారు. అంతకుముందు హనుమకొండలో మరో చోట, జనగామలోనూ ప్రసంగించారు. రాష్ట్రంలో పంటలు ఎండిపోవడానికి రేవంత్ వైఫల్యమే కారణమని ఆరోపించారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదని.. పాలన చేతకాక రేవంత్ తెచ్చిన కరువు అని విమర్శించారు. దేవాదుల కాంట్రాక్టర్‌కు రూ.7 వేల కోట్లు బిల్లులు చెల్లించకపోవడం వల్ల 33 రోజులు పంపుల మోటార్లు ఆన్ చేయలేదని.. సరైన సమయంలో మోటార్లు ఆన్‌చేసి ఉంటే రిజర్వాయర్లు నిండి పొలాలకు నీళ్లు వచ్చేవని చెప్పారు. రేవంత్ వైఫల్యం కారణంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో లక్ష ఎకరాల్లో పంటలు ఎండిపోయాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కృష్ణానది నీటిని చంద్రబాబు ఏపీకి తరలించుకుపోతుంటే రేవంత్, మంత్రి ఉత్తమ్ కనీసం మాట్లాడలేదన్నారు. స్థానిక ఎన్నికలు సహా ఏ ఎన్నికలు వచ్చినా బీఆర్ఎసదే విజయమని ధీమా వ్యక్తం చేశారు. 'ఇటీవల ఓ సభలో రేవంత్ ప్రధాని మోదీ మంచోడేనన్నారు. ఇప్పటికైనా కాంగ్రెసలో బీజేపీ కోవర్టులెవరో రాహుల్ గాంధీ తెలుసుకోవాలి' అని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ 25 ఏళ్ల రజతోత్సవ వేడుకలను వరంగల్ జిల్లాలో ఏప్రిల్ 27న ప్రారంభించి ఏడాది పాటు నిర్వహిస్తామని చెప్పారు. 14 ఏళ్ల ఉద్యమం, 9 ఏళ్ల పాలన మేళవింపే ఈ సభ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, ప్రశాంత్‌రెడ్డి, రాజయ్య, ఎమ్మెల్సీ మధుసూదనాచారి, ఎమ్మెల్యేలు కౌశిక్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## గోవా, గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ: అతిషి

పనాజీ: గోవా, గుజరాత్‌లలో 2027లో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఒంటరిగానే పోటీ చేస్తుందని ఆ పార్టీ సీనియర్ నేత, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అతిషి తెలిపారు. మార్గవోలో పార్టీ కార్యాలయం ప్రారంభించేందుకు గోవా వచ్చిన అతిషి మీడియాతో మాట్లాడుతూ, గోవా, గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసేందుకు తమ పార్టీ సిద్ధంగా ఉందని, ఇప్పటి వరకూ పొత్తులపై ఎలాంటి చర్చలు జరగలేదని చెప్పారు.

గోవాలో 2022లో బీజేపీకి ఓటర్లు అధికారం ఇచ్చారని, ఇదే సమయంలో కాంగ్రెస్ 11 సీట్లు గెల్చుకోగా 8 మంది బీజేపీలో చేరిపోయారని అతిషి తెలిపారు. ప్రధాన పార్టీగా ఉన్న కాంగ్రెస్‌కు ప్రస్తుతం ముగ్గురు ఎమ్మెల్యేలే ఉన్నారని, ఆప్‌కు ఇద్దరు ఎమ్మెల్యేలు ఉన్నారని చెప్పారు. 2022లో ఇద్దరు ఆప్ ఎమ్మెల్యేలు గెలిచినప్పుడు రెండు నెలల్లోనే వాళ్లు పార్టీ మారుతారంటూ ఊహాగానాలు వచ్చాయని, అయితే ఆ ఇద్దరు ఎమ్మెల్యేలు ఇప్పటికీ పార్టీతోనే ఉన్నారనిస బీజేపీ ఆకర్షణలకు తమ ఎమ్మెల్యేలు లొంగలేదని చెప్పారు.

ఎందుకంటే ఆప్ ఎమ్మెల్యేలు డబ్బుల కోసం రాజకీయాల్లోకి రాలేదని అన్నారు. ఎన్నికల్లో గెలవడం, డబ్బులు కూడబెట్టడం లక్ష్యంగా తమ రాజకీయాలు ఉండవని, ప్రజలకు సేవ చేయడం కోసమే రాజకీయాలని చెప్పారు. ఢిల్లీలో ఆప్ ఓటమిపై అడిగిన ప్రశ్నకు అతిషి సమాధానమిస్తూ, ఆప్‌కు ఏం జరుగుతుందనే కాకుండా, ప్రజలకు ఏం జరుగుతుందనేది చూడాలని అన్నారు. బీజేపీ ఇప్పటికే 250 మొహల్లా క్లినిక్‌లు మూసేస్తామని ప్రకటించిందని చెప్పారు.

ఆప్ అధికారం కోల్పోతే ఢిల్లీలో విద్యుత్ కోతలు మొదలవుతాయని, ప్రభుత్వ స్కూళ్లలో నాణ్యతాయుతమైన విద్య దుస్థితికి చేరుతుందని కేజ్రీవాల్ అప్పుడే చెప్పారని, అప్పటికే ఆ పరిస్థితి మొదలైందని చెప్పారు. ఒక క్రమపద్ధతిలో ఆప్ ప్రభుత్వం చేపట్టిన పనులు ఆపేస్తారని అన్నారు.

# ఏఐతో విద్యాబోధన విద్యార్థుల పాలిట వరం

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**





**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 10**

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ ఐ) తో విద్యాబోధన విద్యార్థుల కు వరంగా మారనున్నదని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం బూర్గంపాడు మండలం అంజనాపురం ఎంపీపీ ఎస్ పాఠశాలల్లో ఏఐతో విద్యా బోధన తరగతులను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థుల అభ్యాసన మరింత ఆకర్షణీయంగా, ఇంట్రాక్టివ్ గా నిర్వహించటానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మెరుగ్గా సహకరిస్తుందన్నారు. దీంతో విద్యార్థుల స్థాయిని అంచనా వేస్తూ.. అందుకు తగినట్లు అభ్యాస కృత్యాలు జనరేట్ చేయడంతో విద్యాభ్యాసం పట్ల పిల్లల్లో మరింత ఉత్సాహం పెంచేలా బోధన చేయవచ్చు అన్నారు. విద్యార్థుల కంప్యూటర్ ల్యాబ్ లో కలెక్టర్ ముచ్చటిస్తూ చిన్నారులకు ఉత్సాహమే ప్రేరణగా ఆధారిత విద్యాబోధనను జిల్లాలో ప్రారంభించామన్నారు. కనుక పిల్లలందరూ నిరంతరంగా ప్రతిరోజు కంప్యూటర్ ల్యాబ్ ను వినియోగించాలని అన్నారు. బూర్గంపాడు మండలంలో అంజనాపురం, మొరంపల్లి బంజారా, బూర్గంపాడు 2, నాగినేని ప్రోలు మరియు సారపాక లోని గాంధీనగర్ పాఠశా లలో ప్రయోగాత్మకంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. ఏఐ ఆధారిత బోధన లో భాగంగా మండలం నుంచి ఒక ఉపాధ్యాయుని హైదరాబాదుకు ఏఐ విద్యా బోధనలో శిక్షణకు పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఏఐ ఆధారిత విద్య బోధనలో ఉపాధ్యాయుల తీరును సంబంధిత ఎంఈఓ లు పర్యవేక్షిస్తూ కార్యక్రమాన్ని రోజువారీగా సమీక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కలెక్టర్ బూర్గంపాడు ఆశ్రమ పాఠశాల మరియు కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.సందర్భంగా కలెక్టర్ పాఠశాలల్లోని తరగతి గదులు, మరుగుదొడ్లు, కిషన్ షెడ్ పాఠశాల ఆవరణాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తరగతి గదిలో విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధిస్తున్న విద్యా తరగతులను పరిశీలించారు. తరగతి గదిలో విద్యార్థుల కు పుస్తక పఠనంలో ఉన్న నైపుణ్యాన్ని హిందీ పాఠ్యపుస్తకాన్ని చదివించి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో మాట్లాడుతూవారికి గల ఆసక్తి పాఠ శాలలో విద్యాబోధన, అమలు చేస్తున్న మెనూపై ఆరా తీశారు. విద్యార్థుల సం ఖ్య, పాఠశాలలో రోజు వారి అమలు చేస్తున్న మె నూ ప్రకారం, లెసన్ ప్రణాళికలు, టాయిలెట్స్ నిర్వ హణలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో చదవటానికి వీలుగా అన్ని సౌకర్యాలు కల్పించాలని, ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠాలను బోధించాలని ఆదేశించారు. అదేవిధంగా పాఠశాల ఆవరణలో నీరు నిల్వ లేకుండా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కావలసిన ప్రణాళికలను రూపొందించి నివేదికలు అందజేయాలని అధికారులను ఆదేశించారు.మొరంపల్లి బంజర్ లో నూతన కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మాణానికి కలెక్టర్ స్థల పరిశీలన చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మొరంపల్లి బంజరు లో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ స్థాపనకు వేపలగడ్డ బస్టాండ్ సమీపంలో సూచించిన నాలుగు ఎకరాల భూమిని పరిశీలించి, సంతృప్తిని వ్యక్తం చేశారు. స్థలం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయవలసిందిగా అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట బూర్గంపాడు డిప్యూటీ తాసిల్దార్ నరేష్, బూర్గంపాడు ఎంఈఓ, పాఠశాలల సిబ్బంది మరియు విద్యార్థులు, మందిత అధికారులు పాల్గొన్నారు.

# మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం

**దంతాలపల్లి మండల పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్**

**తొలి సమయం దంతాలపల్లి మార్చ్ 10**

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ జీవో 56 జారీ, రాష్ట్రవ్యాప్తంగా 11 వేల కోట్లు, డోర్నకల్ నియోజకవర్గానికి 200 కోట్లు .దంతాలపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యుడు రామచంద్రనాయక్ చిత్రపటాలకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో విద్యావ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావడానికి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కు నేడు జీహెూనంబర్ 56 ద్వారా 11 వేల కోట్లు., డోర్నకల్ నియోజక వర్గానికి 200 కోట్ల రూపాయల నిధులను విడుదల చేస్తూ ప్రజా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారని అన్నారు. ఈరోజు దంతాలపల్లి మండల కేంద్రంలో డోర్నకల్ నియోజకవర్గంలోని ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు 200 కోట్ల రూపాయలను మంజూరు చేసిన మన ప్రియతమా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు రాంచంద్రు నాయక్ గారి చిత్రపటానికీ కృతజ్ఞతతో.. మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన పాలాభిషేకం చేయడం జరుగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఎంసీ తోరూర్ వైస్ చైర్మన్%ఢ%మండల అధ్యక్షులు భట్టు నాయక్ గారు పిఏసిఎస్ చైర్మన్ సంపెట రాము గౌడ్ డైరెక్ట్ కొమ్ము వాసు జిల్లా నాయకులు. గురుపాల్ రెడ్డి. లింగారెడ్డి. రాంరెడ్డి. కొమ్మినేని సతీష్.కొమ్మినేని రవీందర్. కొత్త



కొమురెల్లి. జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి సురేష్. మండల యూత్ అధ్యక్షులు సంపెట సురేష్ గౌడ్ మండల నాయకులు. మాజీ ఎంపిటిసి నెమ్మది యాకన్న. తండ రాములు. నవీన్ రెడ్డి.మధుకర్ రెడ్డి దుండి వెంకటేశ్వర్లు. వెలిశాల శంకర్. పీసీ మోహన్. వెంకట్ రాములు. వెంకట్ నారాయణ గౌడ్. మహిళా నాయకురాలు గీర్వాణీ గ్రామ పార్టీల అధ్యక్షులు . శ్రీనివాస్ రెడ్డి. గుండాల అయిలయ్య. పరిదాంలింగమూర్తి. మహేందర్ రెడ్డి. గుండగానిసైదులు. కోడి స్వామి. ఎర్రం శేఖర్. కాంగ్రెస్ పార్టీ నాయకులు.నెల్లూరు రవి. పొన్నాల వెంకన్న.వెంకన్న. నవీన్.సురేందర్‌లి. మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉపాధి కార్యాలయం లో జాబ్ మేళ

**తొలిసమయం మహబూబాబాద్ జిల్లా మార్చి 10**



జిల్లా ఉపాధి కార్యాలయ మహబూబాబాద్ ఆధ్వర్యంలో వై.యస్.కే.ఇన్ఫో టెక్ ప్రైవేట్ లిమిటెడ్ , రంగారెడ్డి, హైదరాబాద్ నందు గల ఖాళీలను నింపుటకు అర్హత కల్గిన నిరుద్యోగ స్త్రీలకు మాత్రమే ఇంటర్వ్యూలు నిర్వహించుటకై తేది: 12.03.2025 న జాబ్ మేళ నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి టి.రజిత నేడు ఒక ప్రకటనలో తెలిపారు.18-28 మధ్య వయసు కలిగి యుండి 10%ష్ట్ర%, ఇంటర్, డిగ్రీ(పాస్/ఫెయిల్) విద్యార్హత తో ఆసక్తి గల స్త్రీలు దరఖాస్తు చేసుకోగ లరని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.అర్హత ఆసక్తి కల్గిన స్త్రీలు తేది: 12.03.2025 న జిల్లా ఎంప్లాయ్ మెంట్ కార్యాలయం, రూమ్ నెం.25, రెండవ అంతస్తు, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము, కురవి రోడ్ , మహబూబాబాద్ .అడ్రస్ నందు ఉదయం 10.30 గం.ల నుండి మద్యాహ్నం 2.00 గం.ల వరకు జరుగు జాబ్ మేళాకు అన్ని విద్యార్హతల సర్టిఫికెట్లు / రెజ్యూం తో హాజరై ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా ఉపాధి అధికారి కోరారు.

## పంటలకు సాగునీరు సరఫరలో ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చర్యలు తీసుకోవాలి

**జిల్లాల కలెక్టర్లు, పోలీస్, వ్యవసాయ శాఖ,**

**ఇరిగేషన్ సంబంధిత అధికారులతో మంత్రులు వీడియో కాన్ఫరెన్స్**



**తొలిసమయం మహబూబాబాద్ మార్చి 10**

సోమవారం సాయంత్రం హైదరాబాద్ లోని లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్, రాష్ట్ర సచివాలయం నుండి వ్యవసాయం,సాగునీరు సరఫరా అంశాలపై రాష్ట్ర ఇరిగేషన్, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, లు రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీస్, వ్యవసాయ శాఖ, ఇరిగేషన్ సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహింస్తున్నారు,పంటలకు సాగునీరు సరఫరలో ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు సకాలంలో నీరు అందించాలని, సాగునీరు సరఫరాలో రైతులకు ఏదైనా సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ ఉండాలని తెలిపారు,కలెక్టరేట్ మొదటి అంతస్తు లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి లిజిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మ చారి, వ్యవసాయ, ఇరిగేషన్ అధికారులతో కలిసి పాల్గొన్నారు.

## సీతారామ ప్రాజెక్టు కాలువ ద్వారా రైతుల పంట పొలాలకు సాగు నీరు

**విడుదల చేసిన పినపాక ఎమ్మెల్యే శ్రీ పాయం**

**రైతు పక్షపాతి ఎమ్మెల్యే పాయం**

**అడిగిన వెంటనే 500 ఎకరాలకు పైగా పొలాలకు సాగునీరు విడుదల**



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 10**

బూర్గంపహాడ్ మండల పరిధిలోని దోమల వాగు ప్రాంతం గుండా సీతారామ ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సాగునీరు వెళ్తున్న క్రమంలో ఈ ప్రాంత రైతులకు సుమారు 600 ఎకరాలకు సాగునీరు అందిస్తే ఈ ప్రాంత రైతులకు అధిక దిగుబడి సాధించే అవకాశం ఉంటుందని స్థానిక శాసనసభ్యులు పాయం దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమే స్పందించి ఇరిగేషన్ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి ఇరిగేషన్ శాఖ అధికారులతో మాట్లాడి సోమవారం ఉదయం నీరు విడుదల చేశారు. దీంతో నాయకులు రైతులు హర్షం వ్యక్తం చేశారు. సీతారామ ప్రాజెక్టు నీరు విడుదల అయితే ఈ ప్రాంతం లోని రైతులందరూ కు నీటి సమస్య తీరింది. గ్రౌండ్ లెవెల్ లో వాటర్ నిలువ ఉండటం వల్ల పంట పొలాలు అధిక దిగుబడులు సాధించేందుకు అవకాశం కల్పించినందుకు ఈ ప్రాంత రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే పాయం కు ఈ ప్రాంత రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు,మండల అధికారులు, కాంగ్రెస్ నాయకులు పలువురు రైతులు పాల్గొన్నారు.

## మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ రిసెప్షన్ వేడుక

**ఏఎంసి వైస్ చైర్మన్ బట్టు నాయక్**



**తొలి సమయం దంతాలపల్లి మార్చి 10**

దంతాలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తొర్రూర్ ఏఎంసి వైస్ చైర్మన్ బట్టు నాయక్ ఈరోజు తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు ప్రవీణ్ రిసెప్షన్ వేడుక కు హాజరైనారు. తెలంగాణ రాష్ట్ర రైతు %ఢ% వ్యవసాయ సంక్షేమ కమిషన్ సభ్యులు మరియు సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ కుమార్తె వెన్నెల ప్రవీణ్ రిసెప్షన్ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వ దించాడు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎ ఏం సి తోరూర్ డైరెక్టర్ కొమ్ము వాసు. జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మినేని సతీష్.జిల్లా నాయకులు కొమ్మినేని రవీందర్ కొత్త కొమురెల్లి. జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి సురేష్. మండల యూత్ అధ్యక్షులు సంపెట సురేష్ గౌడ్. మండల నాయకులు. శ్రీనివాస్ రెడ్డి.పడిదాం లింగమూర్తి. సుతారపు కృష్ణయ్య.సంపత్. సురేందర్. సంజీవరెడ్డి సాదు బిక్షం రెడ్డి.తదితరులు పాల్గొన్నారు

## అనాథ శరణాలయాన్ని ఆకస్మిక తనిఖీ

**జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి**

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 10**

కొత్తగూడెం చమన్ బస్తిలో ఉన్న శ్రీ జ్యోతి అనాథ వృద్ధాశ్రమాన్ని మరియు రైటర్ బస్తిలో ఉన్న సత్య సాయి అనాథాశ్రమాన్ని సోమవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి సందర్శించారు. ఈ సందర్భంగ న్యాయమూర్తి వృద్ధులకు మరియు మానసిక వికలాంగులకు అందిస్తున్న కనీస సౌకర్యాల గురించి ఆశ్రమ నిర్వహకులను అడిగి తెలుసుకున్నారు. వివిధ కారణాల వలన సంరక్షణ కష్టంగ ఉండడం వలన వచ్చిన వృద్ధులకు ఆహారం తదితర అంశాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఈ సందర్భంగ తెలిపారు. న్యాయమూర్తి అనాథ శరణాలయం ఆవరణ, కిచెన్ రూమ్, స్టోర్ రూమ్ ను పరిశీలించారు. అనాథ శరణాలయంను సజావుగా నిర్వహించాలని అన్నారు. జ్యోతి అనాథ వృద్ధాశ్రమంలో రిజిస్టర్స్ సరిగా లేకపోవడం వలన న్యాయమూర్తి అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కౌన్సిల్ పి.నిరంజన్ రావు, న్యాయవాది మెందు రాజమల్లు పాల్గొన్నారు.



# ఆరు నెలల నుండి పంచాయతీ కార్మికులకు వేతనాలు లేవు

**తక్షణమే వేతనాలు చెల్లించాలి : సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు**

**లేని పక్షాన కార్మికులకు అండగా నిలుస్తూ సమ్మెలు చేయవలసి ఉంటుందని హెచ్చరిస్తున్న, పండూరి, వీరబాబు.**



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 10**
అశ్వరావుపేట నియోజకవర్గం, దమ్మపేట ప్రభుత్వాలు మారుతున్న కార్మికుల ఇక్కట్లు మారడం లేదు. కార్మికుల కడుపు కాలుతుంటే నాయకులు పాలకులు విలాసాలు చేసుకుంటున్నారు. మరి పారిశుద్ధ్యం లోపిస్తే పంచాయతీ కార్మికుల మీద విరుచుకుపడతారు. వాళ్ళ ఆకలి బాధలు కనిపించడం లేదా, ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరిస్తున్నాం అంటున్న పాలకులు, మరి ఆరు నెలల నుండి పంచాయతీ కార్మికులకు వేతనాలు లేక చాలా ఇబ్బంది పడుతున్నారు, పంచాయతీ నిధులు లేవా లేక నిధులు దుర్వినియోగం అయినవా అనేది ప్రశ్నార్థకంగానే మిగిలింది. గత ప్రభుత్వంలో పంచాయతీలో అవకతవకలు జరిగినాయి కానీ ఆనాటి పాలకులను నిలదీసి కక్కించింది ఎక్కడ కనిపించడం లేదు. ఈనాటి ప్రభుత్వం వచ్చి సంవత్సరమైనా పంచాయతీని పాలించేవారు లేక ,ఉన్న విలేజ్ సెక్రటరీలు వారి ఇష్టారాజ్యం అయింది. ఈ పంచాయతీ నుండి కోటి 30 లక్షల రూపాయలు రుసుము రూపంలో ఆదాయం వస్తుందని గత పాలకులు చెప్పగా , మరి ఆదాయం ఏమైపోయింది. ఈ ప్రభుత్వం వచ్చాక ఈ ఆదాయం ఏమైపోయింది. పంచాయతీ కార్మికులకు ఎందుకు జీతాలు ఇవ్వడం లేదని అన్నారు .కార్మికుల జీతాలతో జలసాలు చేస్తున్నారా మరి ఎందుకు వారి జీతాలు ఆలస్యం చేస్తున్నారు, శాలువల కప్పి సత్కరించడమే కాదు ,వారి సమస్యలు తెలుసుకుని ఆ సమస్యలు తీర్చవలసిన బాధ్యత అధికారులకు ఉందని తెలియజేస్తున్నారు. తక్షణమే పంచాయతీ సిబ్బందికి రావలసిన ఆరు నెలల జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు.


## ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ

# హాస్పిటల్‌గా అప్ గ్రేడ్ చేయాలి...!

**మాజీ పార్లమెంట్ సభ్యులు మీడియం బాబురావు...!**

**ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సందర్శించిన సిపిఐఎం బృందం...**





**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 10**
భద్రాచలం నాలుగు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతమైన భద్రాచలం లో ఉన్న ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయాలని మాజీ పార్లమెంట్ సభ్యులు మీడియం బాబురావు కోరారు. సోమవారం మీడియం బాబురావు నేతృత్వంలో సిపిఐఎం బృందం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సదుపాయం పై ఆరా తీశారు అనంతరం ఆసుపత్రి సమస్యలపై ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ ముదిగొండ రామకృష్ణాతో మాట్లాడి ఆస్పత్రిలో కావలసిన ఎక్యుమెంట్స్ సిబ్బంది కొరత తదితరు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా డాక్టర్ మీడియం బాబురావు మాట్లాడుతూ భద్రాచలం ఆసుపత్రి నాలుగు రాష్ట్రాల అంతర్రాష్ట్ర ఆసుపత్రిగా ఉన్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, ఛత్తీస్గడ్ ,తెలంగాణ, రాష్ట్ర నలుమూలల నుండి ముఖ్యంగా గిరిజన ప్రాంతమైనందున ఎక్కువ మంది గిరిజనులు పేదలు బలహీన వర్గాలకు సంబంధించిన వారు ఈ ఆసుపత్రికి వచ్చి వైద్య సేవలు పొందుతున్నారని అన్నారు. గతంలో ఈ హాస్పటల్ కేవలం 30 పడకలతో నిర్మించి ఉండగా ఆనాడు ఎమ్మెల్యేగా పనిచేసినటువంటి కుంజా బుజ్జి దానిని వంద పడకల ఆసుపత్రిగా రూపొందించారని ఆ తరువాత తాను ఎంపీగా పనిచేసిన కాలంలో తన నిధులతో ఐసీయూ బ్లాక్ నీ ఏర్పాటు చేయటం జరిగినదని 20 14 తర్వాత ఎమ్మెల్యేగా గెలుపొందినటువంటి సున్నం రాజయ్య పట్టుబట్టి 200 పడకల ఆసుపత్రిగా అప్గ్రేడ్ చేయించడం జరిగినదని గుర్తు చేశారు. భద్రాచలం ఏరియా హాస్పిటల్ అంటే రాష్ట్రంలోనే పేరు ప్రతిష్టలు గలదని అనేక అవార్డులు రివార్డులు తెచ్చుకుని మంచి పేరు ప్రతిష్టలు పొందిన ఈ హాస్పటల్లో నేడు ఉన్న పరిస్థితులు చూస్తే దయనీయంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఆసుపత్రిలో ఉండవలసిన డాక్టర్లు 37 మందికి గాను కేవలం ఆరుగురు మాత్రమే ఉన్నారని సివిల్ సర్జన్లు అలాగే సర్జన్స్ 9 మంది గాను ముగ్గురే ఉన్నారని అలాగే ఇతర సిబ్బంది కూడా పూర్తిస్థాయిలో లేదని స్టాప్ నర్సులతోపాటు భాగాల్లో పనిచేసే స్టాఫ్ లేకపోవటం వల్ల అనేకమైనటువంటి పరికరాలు నిరుపయోగంగా పడి ఉన్నాయని అన్నారు. ఈ హాస్పిటల్ కి ప్రతిరోజు 500 మంది తగ్గకుండా ఓపి రోగులు వస్తుంటారని అలాగే నెలకు 1500 నుంచి 1600 మంది ఇన్ పేషెంట్లుగా ఉంటున్నారని పదిమంది ఐసీయూలో ఉండే అవకాశం ,ఎన్ఆర్సి సెంటర్, ఇతర ఎక్స్రే ల్యాబ్లు, అనేకమైనటువంటి సదుపాయాలు ఉన్నప్పటికీ తగిన శానిటరీ సిబ్బంది గాని పేషెంట్ కేర్ సిబ్బంది గానీ ఇతర విభాగాల్లో పనిచేసే స్పెషలిస్టు డాక్టర్ గాని లేకపోవడం వలన కేవలం ఓపి కి మాత్రమే పరిమితం అవుతున్నదని తెలిపారు. సరైన వైద్య సౌకర్యాలు లేకపోవడం వల్ల అనేకమంది ఇతర ప్రాంతాల ఆసుపత్రికి ,ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్ళటం జరుగుతున్నదని కావున ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే తెల్ల%శీ% వెంకటరావు ఎంపీ బలరాం నాయక్ ఈ ఆసుపత్రి పై దృష్టి పెట్టి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేయాలని కోరారు. హాస్పిటల్ లో ఉన్న సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి మరియు తెలంగాణ వైద్య విధాన పరిషత్ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ దృష్టికి లేఖలు రాసి అనంతరం వారిని స్వయంగా కలిసి ఈ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని మీడియం బాబురావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు, వైవి రామారావు, పి సంతోష్ ,పట్టణ కమిటీ సభ్యులు, ధనకొండ రాఘవయ్య భూ పేందర్, మరియు రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ - ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తులను పరిశీలన**



**తొలిసమయం మహబూబాబాద్ జిల్లా మార్చి 10**
ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు, రెవెన్యూ, లెనిన్ వత్సల్ టోప్పో, కె.వీరబ్రహ్మాచారి, లతొ కలసి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో సంబంధిత విభాగాల వారితో సమన్వయ పరుస్తూ దరఖాస్తుదారులకు దిశా, నిర్దేశము చేసి పరిష్కరించాలని అధికారులకు సూచించారు,ఈ సోమవారం దోర్నకల్ మండలం, బూర్గపహాడ్ గ్రామానికీ చెందిన అప్పారావు గ్రామంలో ఉన్న రావి చెట్టు వ్రేళ్ళ వలన తమ ఇల్లు పగుళ్లు వస్తున్నాయని వెంటనే పరిష్కరించాలని దరఖాస్తు చేశారు,మహబూబాబాద్ మండలం బేతోలు కూ చెందిన భూక్యా బుజ్జి, భూమి సమస్యను పరిష్కరించాలని దరఖాస్తు చేశారు,కురవి మండలం కందికొండ గ్రామానికీ చెందిన చిలుకపెల్లి ముత్తిలింగం, స్వాతంత్ర సమరయోధులకు ఇళ్ల స్థలాలు వ్యవసాయ భూమి ఇవ్వాలని దరఖాస్తు చేశారు,వ్యవసాయ శాఖ 3, డిపిఓ 3, డి ఆర్ డి ఓ 4, ఎస్టీ వెల్ఫేర్ 3, ఎంపీడీవో బయ్యారం 5, దోర్నకల్ 3, మహబూబాబాద్ 3, తహసిల్దార్ కేసముద్రం 4, మహబూబాబాద్ 3, తదితర విభాగాలకు చెందిన (84) మొత్తం దరఖాస్తులు వచ్చాయని తెలిపారు,ఈ ప్రజావాణి కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహ స్వామి, డిసిఓ వెంకటేశ్వర్లు, సిపిఓ సుబ్బారావు, డిఈఓ ఏ. రవిందర్ రెడ్డి, ఎడి సర్వే ల్యాండ్ నరసింహమూర్తి, డిడి సురేష్ గ్రౌండ్ వాటర్, డి పి ఓ హరి ప్రసాద్, డి ఎం కృష్ణవేణి, వెల్ఫేర్ అధికారిని ధనమ్మ, డిడి ట్రైబల్ వెల్ఫేర్ దేశి రామ్ నాయక్, జిఎం ఇండస్ట్రీస్ సత్యనారాయణ, మైనార్టీ వెల్ఫేర్ అధికారి శ్రీనివాస్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**విమెన్ ఎంపవర్మెంట్ తెలుగు అసోసియేషన్ (వేటా) ఆధ్వర్యంలో**

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**తొలి సమయం తొర్రూరు మార్చి 10**
విమెన్ వ్యవస్థాపకురాలు ఝాన్సి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడుతున్నాయి. ఉమెన్స్ డే వేడుకలకు పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, మహిళా సాధికారతపై తమ విలువైన అభిప్రాయాలను తెలియజేయనున్నారు. ఈ వేడుకలో నియోజకవర్గంలోని మహిళా సోదరీమణులందరూ పాల్గొని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాం..ఈ వేడుక ద్వారా మహిళల సాధికారత, స్ఫూర్తిదాయక విజయ కథలు, మహిళా హక్కులు మరియు అభివృద్ధి మార్గదర్శకాలు వంటి అంశాలపై చర్చించనున్నారు. మహిళలు తమ ప్రతిభను చాటుకోవడానికి ఇది ఒక గొప్ప వేదిక. ప్రముఖ మహిళల ప్రేరణాత్మక ప్రసంగాలు మహిళా శక్తిని ప్రోత్సహించే కార్యక్రమాలు సాంస్కృతిక కార్యక్రమాలు కావున, మహిళలందరూ ఈ కార్యక్రమానికి హాజరై, విజయవంతం చేయాలని కోరుకుంటున్నాము.

## 16న స్టేషన్ ఘనపూర్‌కు ముఖ్యమంత్రి రాక

**సియం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన సీపీ..**



**తొలిసమయం వరంగల్ మార్చి 10**
ఈ నెల 16 న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం లో పర్యటన నేపథ్యంలో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ డీసీపీ రాజ మహేంద్ర నాయక్ స్టేషన్ ఘనపూర్ డివిజినల్ పోలీస్ అధికారులతో కలిసి పాలకుర్తి రోడ్డు లోని శివుని పల్లిలో స్థలాన్ని సందర్శించి పబ్లిక్ మీటింగ్ సంబంధించి పోలీస్ పార్కింగ్ స్థలాలు, హెలిప్యాడ్, పరిశీలించడం తో పాటు సిఎం కల్పించాల్సిన భద్రత ఏర్పాట్లు, పోలీస్ బందోబస్త్ పై పోలీస్ కమిషనర్ క్షేత్రస్థాయి లో సమీక్షా జరిపారు.

# నేడు కొండపర్తి గ్రామంలో పర్యటించనున్న రాష్ట్ర గవర్నర్

**షెడ్యూలు ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలి**

**ఎలాంటి లోటుపాట్లు జరగకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని విజయవంతం చేయాలని ములుగు జిల్లా కలెక్టర్ ఆదేశాలు**



**తొలిసమయం ములుగు జిల్లా మార్చి 10**
ములుగు జిల్లా తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామంలో నేడు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పర్యటించనున్నారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ ములుగు జిల్లా లోని మారుమూల గ్రామమైన కొండపర్తి గ్రామాన్ని దత్తత తీసుకున్న క్రమంలో గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్నారు. జిల్లాలో గవర్నర్ పర్యటన దృశ్య జిల్లా కలెక్టర్ దివాకర, ఐటిడిఏ పి.ఓ. చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, డీఎస్పీ రవీందర్ లతో కలిసి ఏర్పాట్లపై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మంగళవారం తెలంగాణ గవర్నర్ దత్తత తీసుకున్న జిల్లాలోని తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామమునకు వస్తున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, అనంతరం మేడారం సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకుంటారని అన్నారు. గవర్నర్ పర్యటన సందర్భంగా ఎలాంటి లోటుపాట్లు జరగకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని విజయవంతం చేయాలని ఆదేశించారు. షెడ్యూలు ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పరిశుద్ధ పనులు చేపట్టాలని, అతిథి గృహంలోని గదులను శుభ్రంచేయాలని, శానిటేషన్ చేయాలని సంబంధిత అధికారులను సూచించారు. గవర్నర్ పర్యటన ఏర్పాట్లను కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య ఎటువంటి లోటు పాట్లు లేకుండా పకడ్బందీగా చేయాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, అన్ని శాఖల జిల్లా అధికారులు,ములుగు, తాడ్వాయి మండలంలదఎంపిడిఓలు, తహసీల్దార్లు, ఎం పీలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**మార్చి 31 వరకు 25 శాతం రాయితీ గడువు**

**వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారాదా, పి. ప్రావీణ్య**



**తొలిసమయం వరంగల్ మార్చి 10**

రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీ సదుపాయాన్ని లేఅవుట్, నాన్ లేఅవుట్ పాట్ల యజమానులు, డెవలపర్లు, ప్లాట్ల యజమానులు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారాద, పి. ప్రావీణ్య లు అన్నారు. సోమవారం హనుమకొండలోని కుడా కార్యాలయంలో వారు జిడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడే, సంబంధిత శాఖల అధికారులతో కలిసి ఎల్ఆర్ఎస్ పై లేఅవుట్ డెవలపర్లు, సర్వేయర్లు, యజమానులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్లు మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ కు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు రెగ్యులరైజ్ చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు అనుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. 26 ఆగస్టు 2020 కు ముందు రిజిస్ట్రేషన్ అయిన తర్వాత కచ్చా లేఔట్ చేసిన వారు, వాటిలో ప్లాట్ లు తీసుకున్న ఎల్ఆర్ఎస్ కు వచ్చిన దరఖాస్తుదారులు క్రమబద్ధీకరించు కొనేలా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. రెగ్యులరైజ్ చేసుకోవడానికి 25 శాతం రాయితితో ఈ నెల 31 వరకే ప్రభుత్వం గడువు కల్పించిందని అన్నారు. గడువు పొడగింపు ఉండదని, కల్పిస్తున్న రాయితీ ప్రోత్సాహకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. లే అవుట్ లు చేసిన వారు, ఓనర్లు, రైటర్ లు, బిలరు ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి సమాచారం, అవగాహన కల్పించి సకాలంలో ఎల్.ఆర్.ఎస్. చేయించుకునే విధంగా బాధ్యతలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు అవగాహన లేకపోవడం లేదా సమాచారం లేకపోవడం వల్ల సద్వినియోగం చేసుకోకుంటే రేపటినాడు ఎప్పుడైనా ఎల్.ఆర్.ఎస్ ఆమోదం లేని ప్లాటు పై ఇల్లు కట్టుకోవాలంటే అప్పటి ప్లాట్ వాల్యూ పై ప్రో రేటా ఫీజు తో పాటు 14 శాతం పెనాల్టీ చెల్లించాల్సి ఉంటుందని తెలియజేశారు. నిషేధిత స్థలం లేదా చెరువు, కుంట కింద లేకుంటే ప్లాట్ల యజమాని ఫోన్ కు నేరుగా ఎంత డబ్బులు కట్టాలో సమాచారం వెళుతుందన్నారు. ఏదేని కారణం చేత ఎల్.ఆర్.ఎస్. తిరస్కరణకు గురి అయితే చెల్లించిన డబ్బుల నుంచి 10 శాతం ప్రాసెసింగ్ ఫీజు కింద మినహాయించుకొని మిగిలిన 90 శాతం డబ్బులు తిరిగి ప్లాటు యజమాని ఖాతాలో జమ చేయడం జరుగుతుందని వివరించారు. ఎల్.ఆర్.ఎస్ ఉంటే ప్లాటుకు రక్షణ ఉంటుందని, ఎవరు అక్రమించుకోడానికి అవకాశం ఉండదని అదేవిధంగా లే అవుట్ ప్లాట్ల ప్రాంతాన్ని మున్సిపాలిటీ ద్వారా అభివృద్ధి చేసే అవకాశం ఉంటుందన్నారు. భవిష్యత్తులో ప్లాటు అమ్ముకోవాలనుకున్న ఎల్. ఆర్ ఎస్ ఉన్న ప్లాటు కు మంచి డిమాండు ఉంటుందని తెలియజేశారు. అధికారులు,మున్సిపల్ కమిషనర్లు, బిల్డర్లు, లే అవుట్ ప్లానర్ ప్లాటు యజమానులతో సంప్రదించి ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేవిధంగా చూడాలని కోరారు. జిడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ పాత ప్లాట్ల కు సంబంధించి ఎల్ ఆర్ ఎస్ కట్టాలనుకుంటే రిజిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ ద్వారా ప్రక్రియ పూర్తయిన తర్వాత సంబంధిత సమాచారం కార్పొరేషన్ కు చేరుతుందని అన్నారు. ప్రభుత్వం కల్పించిన ఇట్టి సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఎల్ ఆర్ ఎస్ కు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే బల్దియా అధికారుల దృష్టికి తీసుకువస్తే సహకరిస్తారని అన్నారు. ఈ సందర్భంగా ఎల్ఆర్ఎస్ చేసుకోవడంపై డెవలపర్లు, ప్లాట్ల యజమానులు అడిగిన పలు సందేహాలను కలెక్టర్లు, కమిషనర్ నివృతి చేశారు. సమావేశంలో కుడా పిఓ అజిత్ రెడ్డి, సిటీ ప్లానర్ రవీందర్,జిల్లా రిజిస్ట్రేషన్ అధికారి, సంబంధిత శాఖల అధికారులతో పాటు లేఅవుట్, నాన్ లేఅవుట్ యజమానులు డెవలపర్లు, టౌన్ ప్లానర్ లు, లే అవుట్ రైటర్ లు, బిల్డర్లు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో వుంటూ సేవలందిస్తాం

**వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్..**

**తొలిసమయం వరంగల్ మార్చి 10**

నిరంతరం ప్రజలకు సేవలదిస్తూ 24x7 ప్రజలకు అందుబాటు లో వుంటామని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ సోమవారం తెలిపారు. రాష్ట్ర ఉత్తర్వుల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయము నకు చేరుకున్న నూతన పోలీస్ కమిషనర్‌కు డిసిపిలు, అదనపు డిసిపిలు పుష్పాగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం సాయుధ పోలీసు గౌరవవందనం స్వీకరించిన అనంతరం నూతన పోలీస్ కమిషనర్‌గా పూర్వ సిపి అంబర్ కిషోర్ ఝా నుండి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అంబర్ కిషోర్ ఝా నూతన పోలీస్ కమిషనర్ పుష్పాగుచ్చాలను అందజేసి అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నూతన పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వంద శాతం శాంతి భద్రతలను కాపాడుతామని, ప్రజలకు పోలీసులపై నమ్మకం కలిగే విధంగా ఇరువై నాలుగు గంటలు ప్రజల కొరకు పనిచేస్తామని, ప్రధానంగా నేరాల నియంత్రణతో పాటు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణకై కృషి చేస్తామని, ప్రస్తుతం పోలీసులు ఎదుర్కొంటున్న సవాళ్ళు అయిన సైబర్ క్రైం, మత్తు పదార్థాల కట్టడితో పాటు మత్తు పదార్థాల వినియోగించేవారు, విక్రయించేవారి పట్ల కఠినంగా వ్యవహరించబడుతుందని, ముఖ్యంగా మహిళల భద్రత పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందని. రాబోయే రోజుల్లో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీసులను మరింత బలోపేతం చేయడం




జరుగుతుందని నూతన పోలీస్ కమిషనర్ తెలిపారు. అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన వరంగల్ పోలీస్ కమీషనర్ సన్‌ప్రీత్ సింగ్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకోని పుష్పాగుచ్చాలను అందజేసి అభినందనలు తెలియజేసిన వారిలో డీసీపీ లు షేక్ సలీమా, రాజమహేంద్ర నాయక్, అంకిత్ కుమార్, ఏ. ఎస్పీ చైతన్య, అదనపు డీసీపీ లు రవి, సురేష్ కుమార్ తో పాటు వరంగల్ పోలీస్ కమిషనరేట్ చెందిన ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఆర్.ఎస్.ఐలు ఇతర విభాగాలకు చెందిన పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# వరంగల్‌లో దేశంలోనే తొలి గోల్డ్ లోన్

**ఏటీఎంతో పావు గంటలో చేతికి డబ్బులు**

**మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ ఎం.వి రావు**

**చాలా సులువుగా, ఎంతో మంది చేసే పనిని తక్కువ మందితో చేసే సౌకర్యం**

**తొలిసమయం వరంగల్ మార్చి 10**




ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) అందుబాటులోకి వచ్చిన తర్వాత టెక్నాలజీ కొత్త పుంతలు తొక్కుతోంది. ఎంత కష్టమైన పని అయినా చాలా సులువుగా, ఎంతో మంది చేసే పనిని తక్కువ మందితో చేసే సౌకర్యం కృత్రిమ మేధ కల్పిస్తోంది. తాజాగా ఏఐ ఆధారంగా పనిచేసే గోల్డ్ లోన్ ఏటీఎం అందుబాటులోకి రావడం విశేషం. ఇండియాలోనే తొలి గోల్డ్ లోన్ ఏటీఎం ను వరంగల్ కొత్తవాడ లోని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ లో ప్రారంభించింది. మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ ఎం.వి రావు ఏటీఎంను లాంచ్ చేశారు. ఈ ఏటీఎం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారంగా పనిచేస్తుంది. ఫైనాన్షియల్ సెక్టార్ లో ఇది గేమ్ ఛేంజర్ ఇన్నోవేషన్ కానుందని మరో 10 రోజుల్లో ఈ ఏటీఎం అందుబాటులోకి రానుందని ఈ సందర్భంగా ఎం.వి రావు తెలిపారు. గోల్డ్ లోన్ ను కేవలం 10 నుంచి 12 నిమిషాలలో ప్రాసెస్ చేస్తుంది. ఈ ఏఐ ఏటీఎం ఆధార్, మొబైల్ నంబర్ వెరిఫికేషన్ చేసి చాలా తొందరగా గోల్డ్ లోన్ ప్రాసెస్ చేస్తుంది. ఈఏటీఎం ఎలా పనిచేస్తుందంటే ఏటీఎం మెషిన్ లో బంగారు ఆభరణాలు వేసినపుడు వాటి క్వాలిటీ, బరువును అంచనా వేస్తుంది. బంగారం క్వాలిటీని బట్టి ప్రస్తుత మార్కెట్ ధరల ఆధారంగా పేమెంట్ చేస్తుంది. చాలా కచ్చితమైన లెక్కలతో ఇది ఆభరణాలను కొలుచి పేమెంట్ చేస్తుందని తెలిపారు. ఏటీఎం మెషీన్ లో వేసిన బంగారాన్ని తూచిన తర్వాత 10 శాతం అమౌంట్ ను క్యాష్ రూపంలో ఏటీఎంలో అప్పటికప్పుడే చెల్లిస్తుంది. మిగతా మొత్తాన్ని అకౌంట్ కు ట్రాన్స్ ఫర్ చేస్తుంది. అయితే వినియోగదారులు సెంట్రల్ బ్యాంకు ఖాతాదారులై ఉండాలి. బ్యాంక్ సిబ్బందితో పాటు కస్టమర్స్ సమయాన్ని ఆదా చేసుందుకు ఈ ఏటీఎం ఉపయోగపడుతుందని, అదే విధంగా గోల్డ్ లోన్ గురించి అధికారులపై ఆధారపడకుండా, ఎలాంటి పొరపాట్లు దొర్లకుండా ఈ టెక్నాలజీ ఏటీఎం ఉపకరిస్తుందని, ఇది సక్సెస్ అయితే దేశంలోని అన్ని బ్రాంచులలో ఏర్పాటు చేస్తామని సీఈఓ ఎం.వి రావు తెలిపారు.

# ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**తొలిసమయం వరంగల్ మార్చి 10**

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సోమవారం సందర్శించారు. ఈ పరీక్ష కేంద్రంలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఏర్పాట్లను గురించిన వివరాలను స్థానిక అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రంలో పరీక్ష జరుగుతున్న తీరును కలెక్టర్ తనిఖీ చేశారు. పరీక్షకు హాజరైన విద్యార్థుల సంఖ్య వివరాలను, పరీక్షల నిర్వహణకు సంబంధించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కొనసాగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షలను పరీక్షా కేంద్రంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.

# రైతుల పాలిట మల్బరీ "పట్టు" బంగారం

**డాక్టర్ వినోద్ కుమార్ యాదవ్, సెరికల్చర్ ఆఫీసర్ తిరుపతిరెడ్డి**

**జూలపల్లి,మార్చి 10**

మండలంలోని అబ్బాపూర్ రైతు వేదిక యందు ఉద్యాన, పట్టు పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో పట్టు రైతు దినోత్సవ సందర్భంగా రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ములుగు ప్రాంతీయ పట్టు పరిశోధన కేంద్రం డాక్టర్ వినోద్‌కుమార్ యాదవ్, పెద్దపెల్లి జిల్లా సెరికల్చర్ అధికారి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రైతుల పాలిట మల్బరీపట్టు బంగారం అని అన్నారు. పట్టుపురుగుల పెంపకంపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు వరి పత్తి కాకుండా సెరికల్చర్ వైపు రావాలని తెలిపారు. పట్టు పురుగుల పెంపకం ద్వారా అధిక ఆదాయం పొందవచ్చని ఒక ఎకరంలో సంవత్సరం ఐదుసార్లు పంట తీయవచ్చని తెలిపారు. పట్టు పరిశ్రమలలో ప్రపంచంలో భారతదేశం రెండో స్థానంలో ఉందన్నారు. కార్యక్రమంలో ములుగు ప్రాంతీయ పట్టు పరిశోధన కేంద్రం డాక్టర్ వినోద్ కుమార్ యాదవ్, పెద్దపల్లి జిల్లా సెరికల్చర్ అధికారి తిరుపతిరెడ్డి, జెడి సూపరిండెంట్ దాస్,హార్టికల్చర్ అధికారి మహేష్, ఏవో ప్రత్యూష, మండల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కరాటే పోటీల్లో కొలనూరు పాఠశాల విద్యార్థినుల ప్రభంజనం

**ఓదెల,మార్చి 10**

బ్రూస్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ పెద్దపల్లి వారు నిర్వహించిన నేషనల్ లెవెల్ ఓపెన్ కుంగ్ ఫు,కరాటే ఛాంపియన్ షిప్ 2025లో భాగం గా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొలనూరు విద్యార్థినులు కరాటేలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు.వీరిలో కె. అక్షిత, ఎం.రవస్పందన, ఎండి అయిషా, కె. హర్షి త గోల్డ్ మెడల్ సాధించారు.ఆర్ శ్రావ్య శ్రీ, ఎం.హరిణి సిల్వర్ మెడల్ సాధించారు. అంతేకాక ఎనిమిది మంది విద్యార్థినులు కాంస్య పథకం సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిట్టూరి యేసుదాసు,ఏపీసి చైర్మన్ మాటూరి సుమలత, ఉపాధ్యాయులు, మన ఊరి మనబడి పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులు,గ్రామ పెద్దలు కరాటే మాస్టర్ రమేష్‌లను సహకరించిన పీఈటీ సదయ్యలను, పథకాలు సాధించిన విద్యార్థినులను అభినందించారు.

# కరాటేతో మానసిక ధైర్యం, ఆత్మ విశ్వాసం

**మక్కాన్‌సింగ్ సేవా సమితి అధ్యక్షురాలు మనాలీ రాజ్‌ఠాకూర్**

**గోదావరిఖమార్చి 10**

కరాటేతో మానసిక ధైర్యం, ఆత్మ విశ్వాసం పెంపొందుతాయని మక్కాన్‌సింగ్ సేవా సమితి అధ్యక్షు రాలు మనాలీ రాజ్‌ఠాకూర్ అన్నా రు. గోదావరిఖనిలోని ఆర్‌సిఓఎ క్లబ్‌లో జపాన్ షిటోరియో కరాటే స్కూల్ తెలంగాణ స్టేట్‌చీఫ్, బెల్ట్‌ఎగ్జామినర్ కరాటే శ్రీనివాస్ ఆధ్వ ర్యంలో సుమారు 100 మంది విద్యార్థిని, విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మనాలీ రాజ్ ఠాకూర్ హాజరై విద్యార్థిని, విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. కరాటే విద్యార్థులు నాంచాక్, స్టిక్, కటాస్, కుమితి విన్యాసాలను చూశారు. ఈ సందర్భంగాఆమె మాట్లాడుతూ ముఖ్యంగా కరాటే ఆడపిల్లలకు అవసరమని, ధైర్యంగా నిలబడడానికి, ఆపద సమయంలో ఎదుర్కొవడానికి కరాటే తోడ్పడుతుందని అన్నారు.

# మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**కోల్‌సిటి,మార్చి 10**

నియోజకవర్గ ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని మా జీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అంతర్గాం మండ లం మొర్మ్మార్ గ్రామంలోని కొమురన్న ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. సోమవారం ఉదయానికి ఆలయానికి వెళ్లిన చందర్ పూజల అనంతరం మాట్లాడుతూ ప్రతీ ఏడాది మొర్మ్మార్‌లో కొమురన్న జాతర నిర్వహించించడం ఎంతో సంతోషకర మన్నారు. ఈ సందర్భంగాజాతర నిర్వహకులు గోపు అయిలయ్య యాదవ్ ను సత్కరించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఆముల నారా యణ మాజీ సర్పంచులు ధరని రాజేష్, బండారి ప్రవీణ్, ధర్మాజీ కృష్ణ, కొలిపాక మధుకర్ రెడ్డి, తుంగపిండి సతీశ్,మాజీ వైస్ ఎంపీపీ మట్టలక్ష్మి, మహేందర్ రెడ్డి నాయకులు బోడ్డుపల్లి శ్రీనివాస్, ఆర్శనపల్లి శ్రీనివాస్, నారాయణదాసు మారుతి, బోడ్డు రవీందర్, కొల సంతోష్ గౌడ్, మహేష్ పాల్గొన్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101